www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -306 బుధవారం 11 ఫిబ్రవరి 2026ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నేడే పోలింగ్

## 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్

భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత

మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. 2లో...



## లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాపై
# అవిశ్వాస తీర్మానం

ఓం బిర్లాపై లోక్ సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 94-సీ ప్రకారం ఈ నోటీసు ఇచ్చినట్లు వెల్లడి

ప్రతిపక్ష ఎంపీలను స్పీకర్ పదేపదే అడ్డుకున్నారని ఆరోపణ



**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చింది. ఓం బిర్లాను స్పీకర్ పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్ సభ సెక్రటరీ జనరల్‌కు ఈ నోటీసు ఇచ్చింది.రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార మిగతా 2లో...

## తిరుమల కల్తీ లడ్డూ కేసులో
# రంగంలోకి ఈడీ

రూ. 234 కోట్ల హవాలా..

సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ

మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద

అధికారికంగా విచారణ ప్రారంభం




# బిజెపి అభ్యర్థి ఆత్మహత్య

ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య

ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...

పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్

డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్నఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని మిగతా 2లో...



## శ్రీశైలంలో
# ఉద్రిక్తత

శివ స్వాములపై పోలీసుల లాఠీ లాఠీ ఛార్జ్

స్పర్శ దర్శనంపై తీవ్ర గందరగోళం

రద్దీతో గంటల తరబడి నిరీక్షించిన శివస్వాములు

సహనం కోల్పోయి బారికేడ్లు, కంచెలు ధ్వంసం

పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల రంగప్రవేశం





## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు
# పచ్చజెండా

విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు మిగతా 2లో...

## నేటినుంచి ఎపి బడ్జెట్
# సమావేశాలు

అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష

14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి




అమరావతి,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. మిగతా 2లో...

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్..!

భద్రపరిచి కొందరి దుశ్చర్యలు-బాధ్యులపై చర్యలు తప్పవు

ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం

80 శాతం మున్సిపాలిటీలు గెలుస్తాం..:మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు చేసినప్పటికీ బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబేపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు అవిశ్వాస డిమాండ్‌ను తెరపైకి తెచ్చాయి. అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇచ్చిన అనంతరం కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొయ్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 94-సీ ప్రకారం ఈ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డీఎంకేతో సహా పలు పార్టీలకు చెందిన 120 మంది ఎంపీలు సంతకాలు చేశారని అన్నారు. ప్రతిపక్ష ఎంపీలు ప్రజాప్రయోజన అంశాలు లేవనెత్తకుండా స్పీకర్ పదేపదే అడ్డుకోవడం తమను తీవ్రంగా బాధించిందని అన్నారు. పలు సందర్భాలలో విపక్ష నేతలను మాట్లాడటానికి అనుమతించడం లేదని అన్నారు. అది వారి ప్రాథమిక హక్కు అని గుర్తు చేశారు. ఎనిమిది మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. విపక్ష ఎంపీలు రాజ్యాంగపరమైన హక్కులను వినియోగించుకున్నందుకు శిక్షకు గురయ్యారని అన్నారు.

## తిరుమల కల్తీ లడ్డూ కేసులో రంగంలోకి ఈడీ

### రూ. 234 కోట్ల హవాలా.. సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ

**మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారికంగా విచారణ ప్రారంభం**

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. లడ్డూ వ్యవహారంలో జరిగిన పలు అవకతవకలను సీబీఐ సిట్ తన నివేదికలో వెల్లడించింది. నెయ్యి వాసన వచ్చేందుకు పలు రసాయనాలతో నెయ్యిని తయారు చేశారని సిట్ తెలిపింది. ఆర్థిక అవకతవకలు, అవినీతి ఇందులో ఉన్నాయని వెల్లడించింది. టెండర్ల మంజూరు, నెయ్యి సరఫరా, ల్యాబ్ పరీక్షల నివేదిక విషయంలో అవినీతి చోటు చేసుకుందని సిట్ గుర్తించింది.

సిట్ నివేదిక ప్రకారం కొన్ని కాంట్రాక్టుల ద్వారా వచ్చిన లాభాలను హవాలా మార్గంలో పలు నగరాలకు మళ్లించారు. ఢిల్లీ, చెన్నై, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లో హవాలా నెట్ వర్క్ ల ద్వారా డబ్బు తరలింపులు జరిగాయి. సుమారు రూ. 234.5 కోట్లకు పైగా డబ్బు హవాలా మార్గంలో తరలించారు. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంలోకి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగ ప్రవేశం చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారికంగా విచారణ ప్రారంభించింది. ఈడీ దర్యాప్తులో అసలైన నిజాలు, సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

## నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

ఈ నెల 14వ తేదీన 2026-27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

## మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

**ఎన్నికల సంఘం విచారణ జరపాలి**

**రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10ప్రజా వినికిడి, ):**మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు.

-------

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

**వారికి బకాయిలు వెంటనే చెల్లించండి**

**సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ**

హైదరాబాద్,**ఫిబ్రవరి 10 (జర్నలిస్ట్ వార్త):** రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు. ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులను రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం లేని కేటగిరీలుగా భావిస్తోందా అని బండి సంజయ్ నిలదీశారు. ప్రభుత్వ తీరు తెలంగాణకు మాయని మచ్చ అని విమర్శించారు. జీవితం మలి సంధ్యలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే మానసిక వేదనకు గురిచేస్తుండటం క్షమించరానిదన్నారు. ముక్కూమొహం తెలియని వృద్ధులు కష్టాల్లో ఉంటేనే చేతనైనంత సాయం చేయాలని భావించే గొప్ప మానవతా హృదయం ఉన్న తెలంగాణ సమాజం మనదని ఆయన చెప్పుకొచ్చారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే వారికి బెనిఫిట్స్ అన్నింటినీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని కేంద్ర మంత్రి ÷ర్ అయ్యారు. దీనిని తక్షణమే అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

# బిజెపి అభ్యర్థి ఆత్మహత్య



(మొదటి పేజీ తరువాయి)

డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. ÷ూష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్..!

**భద్రపరిచి కొందరి దుశ్చర్యలు**

**ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం**

**బాధ్యులపై చర్యలు తప్పవు**

**80 శాతం మున్సిపాలిటీలు గెలుస్తాం..:**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**

ఇప్పటికీ ఫోన్ టాపింగ్ కొనసాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి పరికరాలను భద్రపరిచి ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం దీనిని అత్యంత సీరియస్‌గా తీసుకుంటోందని వెల్లడించారు. పరికరాలు ఎక్కడెక్కడ పెట్టారో ఆరా తీస్తున్నామని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా చిట్ చాట్ లో ఆయన మాట్లాడారు. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం**

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగ డటంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 80శాతం పైగా సీట్లు**

రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటనూ నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే పురపాలక ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించు కోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కు తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం ఈ ఎన్నికల్లోనూ పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

**అభివృద్ధికి పెద్ద పీట**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారం లోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరిం చారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండి గోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరిం చారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబు తారని ఆయన పేర్కొన్నారు. గులాబీలకే పథకాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బీఆర్ఎస్ హయాంలో చేసిన వ్యాఖ్యల ఆడియోను ఈ సందర్భంగా వినిపించారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్టిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# శ్రీశైలంలో ఉద్రిక్తత

## శివ స్వాములపై పోలీసుల లాఠీ లాఠీ ఛార్జ్

**శ్రీశైలంఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**



మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం శ్రీశైలం ఆలయంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి వేలాది మంది శివ భక్తులు పోటెత్తారు. జనసమూహాన్ని అదుపు చేయడానికి పోలీసులు శివ భక్తులపై లాఠీలను జులపించారు. లాఠీలతో కొడుతూ భయభ్రాంతులకు గురి చేశారు. శివ భక్తులని మరచి పోలీసులు లాఠిఛార్జ్ చేయడంతో మల్లన్న క్షేత్ర ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఐదు గంటల నుంచే భక్తులు, శివస్వాములు క్యూలైన్లలో వేచి ఉన్నారు. గంటలు గడుస్తున్నా క్యూ లైన్‌లు ముందుకు జరగలేదు. దీంతో భక్తుల్లో అసహనం మొదలైంది. కనీసం తాగేందుకు కూడా నీరు అందుబాటులో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శనం కోసం ఎదురుచూసే కొందరు భక్తులు ఉక్కపోత, నీరసంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని భక్తులు ఆరోపించారు. ఆలయ ఈవోకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాసేపటికే పరిస్థితి చేయిదాటి పోయింది. శివస్వాములు క్యూలైన్ల నుంచి బయటకు వచ్చి నిరసన తెలియజేశారు. దీంతో మల్లన్న ఆలయంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఎస్పీ సునీల్, ఏఎస్పీ యుగంధర్ బాబు రంగంలోకి దిగారు. భక్తుల ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పోలీసులు అదుపుచేసేందుకు స్వల్ప లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ఏఎస్పీ యుగంధర్ బాబు లాఠీతో భక్తులను బెదిరిస్తూ, వారిని చెదరగొట్టే ప్రయత్నం చేసినట్టుగా వీడియోలో కనిపిస్తుంది. శివస్వాములపై పోలీసులు లాఠీలు లేపడం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇక చేసేదేమీ లేక చాలా మంది శివస్వాములు రాజగోపురం నుంచే స్వామి వారిని దర్శనం చేసుకోకుండానే వెనక్కు తిరిగారు. ఆలయ అధికారులు ముందస్తు ఏర్పాట్లను చేయలేదని శివ భక్తులు మండిపడ్డారు. వేలాది మంది భక్తులు, ముఖ్యంగా శివ దీక్ష తీసుకున్నవారు తెల్లవారుజాము నుండే ఆలయం వద్దకు చేరుకున్నారు. కొంత మంది భక్తులు ముఖ్యంగా శివ స్వాములు క్యూ లైన్లలో ఎక్కువసేపు వేచి ఉండటంతో ఆందోళనకు గురై ఆలయ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారిలో కొందరు బారికేడ్లను దాటి ఆలయ ద్వారాల వైపు చొరబడేందుకు యత్నించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వీఐపీలకు ప్రాధాన్యత ఇస్తూ తమను గంటల తరబడి వేచి ఉండమని బలవంతం చేశారని శివ స్వాములు ఆరోపించారు. శ్రీశైలం ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీనివాసరావు క్యూ లైన్ల వద్దకు చేరుకుని ఆందోళన చెందుతున్న భక్తులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. 11 రోజుల బ్రహ్మోత్సవాలలో మొదటి ఐదు రోజుల్లో శివ దీక్ష భక్తులకు మాత్రమే స్పర్శ దర్శనం అనుమతిస్తామని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. ఇతర భక్తులకు కూడా దర్శనం కల్పించడానికి శివ దీక్ష భక్తులను రెండు గంటల పాటు నిలిపివేస్తారు. ఈ ప్రక్రియలో కొంత మంది భక్తులు అసహనానికి గురై గొడవ పడ్డారని అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వహణకు సహకరించాలని, ఓపికగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శివ స్వాములు పోలీసుల వైఖరిని తప్పుపడుతూ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికని దూర ప్రాంతాల నుంచి వచ్చామని మమ్మల్ని టెర్రరిస్టులాగా భావించి లాఠిచార్జ్ చేయడమేంటని శివ స్వాములు ప్రశ్నించారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం అవుతున్న క్యూలోనే వేచి ఉన్నామని తిండి తిప్పులు లేక చిన్న పిల్లలు అల్లాడుతున్నారని ఇంత దరిద్రమైన పాలకమండలిని ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని శివ స్వాములు కన్నేరా చేశారు..

## కన్నుల పండువగా శ్యామ్ బాబా రథయాత్ర





**ప్రజా వినికిడి, (హైదరాబాద్):** శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం నుండి కాచిగూడ శ్రీ శ్యామ్ మందిర్ వరకు నిర్వహించిన రెండవ శ్రీ శ్యామ్ బాబా రథయాత్ర కన్నుల పండువగా సాగింది. ఈ రథ యాత్రలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అనిరుధ్ అగర్వాల్,శ్రీశ్యామ్ మందిర్ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు చంద్రకాంత్ డకోటియా, కార్యదర్శి, రథయాత్ర చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ నగర్ కాలనీలో 64.00 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం -కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మంగళవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీలో 64.00 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సి.సి రోడ్లును బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు 64.00 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అట్టి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని త్వరలోనే కాలనీలోని మిగతా రోడ్లు కూడా నిర్మించుకునే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగళి. సంబశివారావు గుత్తబాలిరెడ్డి,ఆంజనేయులు,కూర్మారావు, హనుమంత్ రావు,చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్,బాబురావు, నరసిమమ్, హరీష్,శ్రీధర్, సుధీర్ కుమార్ విజయ్,ఫణి,రాజు,జనార్దన్,రవికుమార్,హర గోపాల్,సీతారామ శాస్త్రీ,లక్ష్మి జ్యోతి,శ్యామ్,మాధవరావు, మధుసూదన్ రెడ్డి ,సంబశివారావు,శేషు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు వెళ్లే ప్రైవేట్,ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి : దారా మౌనిక




**ప్రజావినికిడి, (హైదరాబాద్) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నాడు ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లే ఆయా ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు,ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు,ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆర్టిఐ అండ్ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు దారా మౌనిక, ప్రధాన కార్యదర్శి వెంకట్ నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేశారు.ఓటు వేసేందుకు తమ తమ సొంత ప్రాంతాలకు వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టిజీఆర్టిసి నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. వేతనంతో కూడిన సెలవు,ప్రయాణ సేవలు అందించినట్టయితే ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉన్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు.తమ విజ్ఞప్తిపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించినట్టు మౌనిక,వెంకట్ నరసింహారెడ్డి తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అవగాహన కార్యక్రమం ఇన్చార్జి ఎ.సాయి ప్రసాద్ రావు, రాష్ట్ర కో- ఆర్డినేటర్ ఎ.సాయి వెంకట్రావు, రాష్ట్ర ఇన్చార్జి వినోద్ కుమార్ తదితరులున్నారు

## బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లో 812.05 లక్షల రూపాయలతో పలు కాలనీలలో అభివృద్ధి..

### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మంగళవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా పలు కాలనీలలో ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.సచివాలయ నగర్ అలాగే ఎన్జీవోస్ కాలనీ లో 693.25 లక్షల రూపాయలతో ఉమెన్స్ థీమ్ పార్క్ అభివృద్ధి ఎన్జీవోస్ కాలనీ లో 72.30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన. 3. రంగారెడ్డి కాలనీలో 46.50 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నామని, డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమయాజులు, పంపన వెంకటేశ్వర్లు, సాంబశివరావు, కూర్మారావ్, వర్ధిని, బసవయ్య కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ స్థలం..

**మాజీ మంత్రి మల్లారెడ్డి ఇలాకాలో ప్రభుత్వ స్థలం కబ్జా..**

**రెవెన్యూ యంత్రాంగం వ్యవహార శైలి పట్ల స్థానికుల ఆగ్రహం..**

**నిర్మాణాలు చేపడుతూ పేట్రేగిపోతున్న అక్రమార్కులు..**

**నడిరోడ్డుపై నరికేస్తామంటూ అక్రమార్కుల బెదిరింపులు..**

**అధికారులే అక్రమార్కులను ప్రోత్సహిస్తున్నారా.?అనే అనుమానాలు..**

**నాలుగు వారాలు గడుస్తున్నప్పటికీ అధికారుల చర్యలు ఏవి.?**





**ప్రజావినికిడి,(జోహార్ నగర్):** ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రెవెన్యూ యంత్రాంగం అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతాల కన్నా అడ్డదారిన అక్రమార్కులు ముట్టజెప్పే అధిక సంపాదనకు ఆసక్తి చూపుతూ అక్రమార్కులతో కుమ్మక్కై,విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి అవకతవకలకు అక్రమాలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన యెడల,జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ప్రధాన రహదారికి పక్కన పోలీస్ స్టేషన్ ప్రహారిణి ఆనుకొని ఉన్న 374 సర్వే నెంబర్ కు చెందిన,కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కోట్లు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా, కొందరు అక్రమార్కులు దుస్సాహసానికి ఒడిగడుతున్నారు. ఏకంగా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే, ప్రభుత్వ భూముల పరిరక్షనే ధ్యేయంగా విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులు ముడుచుకుని చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. విధి నిర్వహణలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు అనడానికి,374 సర్వే నెంబర్ కు చెందిన ఈ ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలు నిలువెత్తు నిదర్శనం కాదా అని స్థానికులు మండిపడుతున్నారు.ప్రభుత్వ భూములను పరిరక్షించడం సుచరిత లాంటి ఎమ్మార్వోలకె సాధ్యం గత తహసిల్దార్ సుచరిత ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ఎన్నో జటిలమైన సమస్యలు ఎదురైనప్పటికీ ఎలాంటి ఒడిదోడుకులకు తావివ్వకుండా సమయస్ఫూర్తితో ఆచితూచి అడుగులు వేస్తూ ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు ఎందరో ఆక్రమణలకు పాల్పడిన అక్రమార్కులను శిక్షిస్తారని చేసిన ఘనత సుచరితకు దక్కిందని గత తహసిల్దార్ సుచరిత ఘన కీర్తిని జవహర్ నగర్ స్థానికులు కొనియాడుతున్నారు.నేడు అధికారుల అలసత్వంతో అక్రమ నిర్మాణాలతో కబ్జా కోరల్లో గొట్టుమిట్టాడుతున్న 374 సర్వే నెంబరు గల భూమిలో అక్రమార్కులు తోలుత చేపట్టిన నిర్మాణాలను తొలగించి ఈ ప్రభుత్వ భూమిని కూడా అక్రమార్కుల హస్తగతం కాకుండా పరిరక్షించడం జరిగిందని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తామంటూ హెచ్చరిస్తున్న స్థానికులు

నేడు కాప్రా మండల తహసిల్దార్ గా పదవి బాధ్యులుగా విధి నిర్వహణలో ఉన్న బైరెడ్డి రాజేష్ జవహర్ నగర్ ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో పూర్తి నిర్లక్ష్య ధోరణి అవలంబించకుండా ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా 374 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించి ఈ ప్రభుత్వ భూమిని పరిరక్షించి జవహర్ నగర్ ప్రజల అవసరాల నిమిత్తం గ్రంథాలయం కోసం కేటాయించేందుకు కృషి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆర్డీవో, కలెక్టర్ లతోపాటు లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## అంబర్ పేట సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల జోరు..

**బురుజు గల్లిలో నిబంధనలకు తూట్లు.. -అధికారుల మౌనం వెనుక లంచాలే కారణమా.?**



**ప్రజావినికిడి,(అంబర్ పేట):** అంబర్ పేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయిముఖ్యంగా బురుజు గల్లి ప్రాంతం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎలాంటి భవన అనుమతులు లేకుండా,ప్లాన్ అప్రూవల్, సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండానే బహుళ అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదులు చేసినా, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణం కళ్ల ముందు కనిపిస్తున్నా, నోటీసులు ఇవ్వకుండా, పనులు ఆపకుండా అధికారులు మౌనం వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

### లంచాల పర్వం నడుస్తుందా.?

అక్రమ నిర్మాణాల వెనుక మున్సిపల్ అధికారులకు భారీగా లంచాలు అందుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డబ్బు ఇస్తే చాలు, నిబంధనలు అక్కర్లేదు అన్నట్లు వ్యవహారం నడుస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారులు,న్యాక్ ఇంజనీర్లు,చైన్ మెన్ లు కలిసి అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారా.? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. బురుజు గల్లీలో పక్కింటి నెంబర్ 2-2-474 పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుంటే అధికారులు లంచాలు తీసుకుని జిహెచ్ఎంసి ఆదాయానికి గండికోటి నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### మున్సిపల్ నిబంధనలు ఎవరి కోసం.?

సాధారణ పౌరుడు ఇంటి గోడ కట్టాలంటే నోటీసులు, కూల్చివేతలు చేసే అధికారులు, సిబ్బంది.డబ్బు, రాజకీయ పలుకుబడి చూపించి

అక్రమ నిర్మాణదారులు మాత్రం అనుమతులు లేకుండానే భారీ భవనాలు కడుతుంటే అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు.ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరుగుతుంటే ఈ అక్రమ నిర్మాణాల వల్ల రోడ్లు ఇరుకుగా మారుతున్నాయి, డ్రైనేజ్ సమస్యలు పెరుగుతున్నాయి, భవిష్యత్తులో ప్రాణహానికీ ప్రమాదం జరుగుతే కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది.



### టౌన్ ప్లానింగ్ అధికారుల జవాబు ఎక్కడ.?

అంబర్పేట సర్కిల్ పరిధిలో

అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు లేవు.?

ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం వెనుక ఎవరి ఆదేశాలు ఉన్నాయి.అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తూ భారీగా

లంచాలు తీసుకున్న అధికారులపై విచారణ ఎప్పుడు.?

ఇప్పటికైనా జిహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి, బురుజు గల్లి అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

లేదంటే అంబర్పేట సర్కిల్ మొత్తం అక్రమ నిర్మాణాల అరణ్యంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# అక్రెడిటేషన్ కార్డులు తగ్గిస్తే ఆందోళన తప్పదు..

## కేబుల్ చానళ్ళకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులివ్వాలి..

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్..

## సమాచార భవన్ వద్ద కేబుల్ చానల్ జర్నలిస్టుల నిరసన..





**ప్రజావినికిడి,(హైదరాబాద్): ఫిబ్రవరి 10:**
తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ చానళ్ళ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష,కక్షపూరిత చర్యలకు నిరసనగా అనేక మంది కేబుల్ చానల్ జర్నలిస్టులు మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్)ను ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 ను సవరించి కేబుల్ చానల్ జర్నలిస్టులకు పాత పద్ధతిలో అక్రెడిటేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా బయలుదేరి కమీషనర్ కార్యాలయంలోకి దూసుకెళుతున్న జర్నలిస్టులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జర్నలిస్టులు ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించారు. దాదాపు రెండు గంటల పాటు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కేబుల్ చానళ్ళ ఆపరేటర్స్,జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ చానల్ వ్యవస్థ గ్రామీణ,పట్టణ ప్రాంతాలకు విస్తరించి, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమాభివృద్ధి పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో తమ వంతు కృషి చేస్తున్నాయని, అన్ని జిల్లాల్లో కేబుల్ ఛానల్ జర్నలిస్టులు నిరంతరంగా పనిచేస్తున్నారని అన్నారు.దాదాపు మూడు దశాబ్దాలుగా విసిపి,వీసిఆర్ ఉన్న కాలం నుండి నేటిదాకా గ్రామీణ ప్రాంతాల నుండి, పట్టణాల దాకా కేబుల్ ద్వారా వార్తా ప్రసారాలను అందిస్తూ ముందుకు సాగుతున్నారని, శాటిలైట్ చానల్స్ లేనప్పుడే స్థానిక వార్తల సమాహారాన్ని ప్రజలకు సిటీ కేబుల్ రూపంలో అందించారని, గ్రామీణ ప్రాంత వార్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేసే విషయంలో ఇప్పటికీ కేబుల్ చానళ్ళ పాత్ర అగ్రభాగమే అని అన్నారు.అలాంటి కేబుల్ చానళ్ళకు నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణ వచ్చిన తర్వాత జీవో 239 లో కొంత న్యాయం జరిగిందని,రాష్ట్రస్థాయిలో ఐఅండ్ పిఆర్ ద్వారా ప్రతి కేబుల్ ఛానల్ కు 12 అక్రెడిటేషన్ కార్డులు,జిల్లా స్థాయిలో ఆ చానల్ ప్రసారాలు ఉన్నట్లయితే నాలుగు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 252 లో రాష్ట్ర స్థాయిలో కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.252 జీవో ద్వారా అన్యాయం జరిగుతుందన్న విషయాన్ని తాము ఇప్పటికే పలు మార్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ల దృష్టికి తీసుకువెళ్ళామని,ఇటీవలసచివాలయంలో జరిగిన సమావేశంలో కూడా జీవో 252 లో కేబుల్ చానళ్ళ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని తాము ప్రస్తావించి జీవోను సవరించాలని కోరామని చెప్పారు.జీవోను నామమాత్రంగా సవరించి అందులో కొన్నింటికి సవరణలు చేస్తూ జీవో 103లో చేర్చారని,కానీ కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు మాత్రం ఈ సవరణ జీవోలో కూడా అన్యాయమే జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేబుల్ చానళ్ళకు విధించిన కొత్త నిబంధనలు సడలించి గతంలో మాదిరిగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కేబుల్ చానెల్స్ కు హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ లో ఐ అండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, కేబుల్ ఛానల్ ప్రసారాలు జరిగే ప్రతి జిల్లా కేంద్రంలో 4 అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో కేబుల్ చానళ్ళకు ఆఫీస్, స్టూడియో ఉండాలన్న నిబంధనను తొలగించాలని, సవరణ జీవోలో రాష్ట్ర,జిల్లా స్థాయి మీడియా అక్రిడిటెషన్ కమిటీలలో కేబుల్ చానల్స్ జర్నలిస్టుల నుంచి ఒక ప్రతినిధికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్, రమణ,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ యూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, సంజీవ కుమార్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, కో-కన్వీనర్లు బ్రహ్మం,సంతోష్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొని కేబుల్ చానల్ జర్నలిస్టుల పోరాటానికి మద్దతు తెలిపారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ, టీడబ్ల్యూజేఎఫ్ తరపున వేర్వేరుగా సమాచార పౌరసంబధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్ కు వినతి పత్రాలు ఇచ్చారు.





# షాద్ నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ పరిశీలన

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధి పథకం కింద షాద్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.39 కోట్ల నిధులను మంజూరు చేసింది.ఈ సందర్భంగా జీఎం స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులు,సేఫ్టీ లైన్ల ఏర్పాటు అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా చట్టాన్‌పల్లి రైల్వే గేట్ సమస్యపై బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,జీఎంతో చర్చించారు.దీనిపై జీఎం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను విడుదల చేసినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం నుండి మాచింగ్ గ్రాంట్ మరియు కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు ఆలస్యమవుతున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పనులను త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మాట్లాడుతూ, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ,అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు.కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన హైదరాబాదు..బెంగళూరు స్పీడ్ రైలు షాద్‌నగర్ మీదుగా వెళ్లేలా నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వే డీఆర్‌యూసీసీ సభ్యుడు డి.డి. గోపాల్,లష్కర్ నాయక్,సందీప్ యాదవ్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.





# జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మల్ రెడ్డి రాంరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చారిత్రాత్మక కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మన్సూరాబాద్ లోని స్పందన పాలది పాపయ్య వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేకును కట్ చేయించి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మల్ రెడ్డి రాంరెడ్డి ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.?



# సృజనా సాధు సాధించిన విశిష్ట విజయాలు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటరమణ కాలనీ నందు నివాసం ఉండే నాగరాజ్ సాధు అలాగే గౌరి సాధు దంపతుల కుమార్తె సృజనా సాధు 2026 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్ ను విజయవంతంగా పూర్తి చేశారు.ఆమె ప్రస్తుతం కేఎల్ యూనివర్సిటీలో బీ.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ,వన్ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి.నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించారు.ఈ క్యాంప్ సందర్భంగా ఆమెకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డైరెక్టరేట్ జనరల్ కమండేషన్ అవార్డు లభించింది.ఈ అవార్డు ఏ.పీ.అలాగే తెలంగాణ డైరెక్టరేట్ మొత్తంలో కేవలం ముగ్గురు సభ్యులకే అందించబడటం విశేషం.ఇది ఆమె సాధించిన అత్యున్నత గౌరవానికి నిదర్శనం.అదనంగా ఆమెకు మాస్టర్ ఆఫ్ సెరిమనీస్ మెడల్ లభించగా, ఆమె ఆల్ ఇండియా మాస్టర్ ఆఫ్ సెరిమనీస్గా ఎంపికై,జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటారు.అలాగే రిపబ్లిక్ డే క్యాంప్‌లో భాగంగా ఆమె రాష్ట్రపతి భవన్ ను సందర్శించి,భారత రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి,ప్రధాన మంత్రి,రక్షణ మంత్రి,వాయుసేన అధిపతి,సేనాధిపతి,నౌకాదళ అధిపతి,అలాగే దిల్లీ ముఖ్యమంత్రిలను కలుసుకోవడం ఆమెకు గర్వకారణంగా నిలిచింది.క్యాంప్ ముగింపు సందర్భంగా ఆమెకు లభించిన అవార్డులను తెలంగాణ రాష్ట్ర గౌరవనీయ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ స్వయంగా ప్రదానం చేశారు.దానిలో బాగంగా మంగళవారం రోజు వారు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సుధీర్ రెడ్డి వారిని శాలువతో సన్మానించారు.
అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,
సృజనా సాధు సాధించిన ఈ విశిష్ట విజయాలు కుటుంబ సభ్యులకు,విద్యాసంస్థకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాయి.రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భారస పార్టీ సీనియర్ నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్,సతీశ్ యాదవ్ పాల్గొన్నారు.



# మంత్రి నిబంధనల ఉల్లంఘన

హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు యథేచ్ఛగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారు. అధికారం అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కాన్వాయ్‌తో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హల్‌చల్ చేశారు. దీంతో ఎన్నికల సంఘం మంత్రిపై కేసు నమోదు చేసింది. మరోవైపు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా గద్వాలపట్టణంలో మంగళవారం ఉదయం నుంచి వార్డుల్లో పర్యటించారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో మీటింగ్ లు నిర్వహించారు.



# వ్యభిచారం, మానవ అక్రమరవాణ కేసు

### అమెరికాలో పట్టుబడ్డ ఎనిమిది మంది

### అందులో వరంగల్‌కు చెందిన సుహృత్ రెడ్డి

హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,** అమెరికాలో జార్జియా రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తెలుగు వ్యక్తి చాడ సుహృత్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అట్లాంటా శివారు ప్రాంతాలైన శాండీ స్ప్రింగ్స్, దన్వుడీ పోలీసులు సంయుక్తంగా అండర్ కవర్ ఆపరేషన్ ఆపరేషన్ నిర్వహించిన వీరిని పట్టుకున్నారు. మానవ అక్రమ రవాణా, వ్యభిచార ముఠాలపై మానవ అక్రమ రవాణా లక్ష్యంగా జనవరి 29, 30వ తేదీల్లో ఆపరేషన్ శాండీ స్ప్రింగ్స్ గార్డియన్ పేరుతో అమెరికాలో పోలీసులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. అట్లాంటాలోని పవర్స్ ఫెర్రీ రోడ్డు సమీపంలోని హోటళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. అక్రమంగా లైంగిక కార్యకలాపాలకు పాల్పడటం, వ్యభిచారం కోసం సంప్రదించడం వంటి నేరాలు కింద 8 మందిని పట్టుకున్నారు. వీరిపై సొలిసిటేషన్ ఫర్ ఇల్లిసెట్ సెక్సువల్ యాక్ట్ కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. కాగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగువారు ఇలాంటి నేరాల్లో పట్టుబడటం ఇప్పుడు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టయిన చాడ సుహృత్ రెడ్డిది తెలంగాణలోని వరంగల్‌గా తెలుస్తోంది. 2020లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన అతను ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. 2022లో అమెరికాలోని అరిజోనా స్టేట్ ఆఫ్ యూనివర్సిటీలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై ఎంఎస్ పూర్తి చేసినట్లు సమాచారం. వ్యభిచారం కింద అతనిపై కేసు నమోదైంది. ఈ కేసు రుజువైతే ఏడాది పాటు జైలుశిక్షతో పాటు రూ.90 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

---------

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

### కాంగ్రెస్ చర్యలపై ఇసికి బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి కాంగ్రెస్ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక మంత్రి గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ అధికారులు, నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వన్ టౌన్ మరియు రూరల్ సీఐలు కాంగ్రెస్ నాయకులు పంచుతున్న మద్యం, డబ్బుకు రక్షణ కల్పిస్తూ..ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల ఓటర్లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు అవకాశం లేకుండా చేస్తున్నారని కమిషన్‌కు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేయాలి. క్షేత్రస్థాయిలో వీడియో ఫుటేజీలను పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. సామాన్య ఓటరు భయం లేకుండా ఓటు వేసేలా తటస్థ వాతావరణాన్ని కల్పించాలని కోరారు.

# స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి లేదు

### మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ ఆవేదన

మహబూబ్‌నగర్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**

రాష్ట్రంలో సామాన్యులు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి లేదు. అక్రమ సంపాదనే ధ్యేయంగా కొంతమంది పోలీసులు అధికార పార్టీకి సహకరిస్తూ బీఆర్ఎస్ నాయకులును వేధిస్తున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అధికారులు పని చేయాల్సి ఉంటుంది కానీ,పోలీస్ డిపార్ట్‌మెంటే మొత్తం నడిపిస్తుందని ఆరోపించారు. పోలీసు శాఖ వ్యవహారం చూస్తే సిగ్గు అనిపిస్తుందన్నారు. ఎన్నికల రూల్స్ అందరికి ఒకేలా ఉండాలి. కానీ బీఆర్ఎస్ అభ్యర్థులకే రూల్స్ వర్తిస్తున్నాయని తెలిపారు. పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సీఎం సొంత జిల్లాలోనే అరాచకాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డబ్బు, మద్యం పంపిణీకి పోలీసులే సహకరిస్తున్నారని ఆరోపించాఉ. ఎన్నికలే లేకుండా పోలీసులు అందరినీ విత్ డ్రా చేయిస్తే అయిపోయేదిగా! అని ఎద్దేవా చేశారు. ఎన్నికల అధికారులకు ఫోన్ చేస్తే మాకు సంబంధం లేదన్నట్టు ఉంటున్నారు. అందరూ అభ్యర్థులను సమానంగా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడగొట్టడానికి అందరూ ఏకమయ్యారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ నడవవని ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి. ఎన్నికల నియమాల ఉల్లంఘనపై అధికారుల పర్యవేక్షణ లేదు, చర్యలు లేవు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను వేధిస్తే ఎవరిని వదిలిపెట్టమని హెచ్చరించారు.

------

# మరో ఇద్దరు చిన్నారులకు పవన్ అండ

### వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన



అమరావతి**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు.

ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

---------------

# కమ్యూనిటీ సెంటర్లకు మహార్దశ..

### ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఉప్పల్):**

గతంలో ఎన్నడూ లేని విధంగా కమ్యూనిటీ సెంటర్లను అద్భుతంగా తీర్చిదిద్దామని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.దీంతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ఉన్న కమ్యూనిటీ సెంటర్లకు మహార్దశ వచ్చిందన్నారు.

**కమ్యూనిటీ సెంటర్లకు శంకుస్థాపన లు**

ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీలలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పలు కమ్యూనిటీ సెంటర్లకు శంకుస్థాపన చేశారు.సౌత్ స్వరూప్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ను రూ.20 లక్షలతో అదనపు అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన. హనుమసాయి నగర్ లో రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన. సాయి బాబా కాలనీ లో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ అదనపు భవనం నిర్మాణానికి శంకుస్థాపన.



కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ గజ్జల వెంకటరెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి,గిండీ ప్రతాప్ రెడ్డి,రామ్ రెడ్డి ,బసిరెడ్డి ,మాధవ్,బర్ల కృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి,అంజయ్య,భాష,జగన్నాథ్ పాటిల్,యాదగిరి,కృష్ణయ్య ,వినోద్,నారాయణ రావు,కుంద్ర శీను,రాముసరేష్,రాజేశ్వరి,రజిత హనుమసాయి నగర్ కాలనీపెద్దలు దుబ్బా లక్ష్మా రెడ్డి గారు ,కట్టా కృష్ణ రెడ్డి,షామీర్‌పేట హనుమంత్ రెడ్డి,పొన్నం సీను,అనంతుల నరసింహ,అన్వర్ పాషా,కట్ట జంగా రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,మంద మురళి కృష్ణారెడ్డి, బెల్లంకొండ రమేష్, మందు సుమన్ కృష్ణారెడ్డి,బోడిగ మల్లేష్,శాగ శేఖర్,శాగ రాములు,బుడిద జాంగీర్ గౌడ్,పాశం వెంకట్ రెడ్డి,గణేష్,పిల్లి రాములు,జొన్నల శేఖర్,ఇప్పలపల్లి శంకర్ గౌడ్,దాడి నరసింహ రెడ్డి,బాబు, రాంబాబు,రాజు,మోహన్,కమ్మ లక్ష్మణ్ ,శివ రెడ్డి,చెనగోని శివ, జంగా రెడ్డి,పొన్నం లక్ష్మణ్, సాయి బాబా కాలనీఅధ్యక్షులు లెక్కల అంజిరెడ్డి,సురేష్, తుమ్మల దేవి రెడ్డి, చంద్రారెడ్డి, బొమ్మల శేఖర్, రమణారెడ్డి, సత్తిరెడ్డి, నరసింహారెడ్డి, జంగారెడ్డి, బిక్షపతి, సుబ్బారెడ్డి, బొమ్మోజి,రత్నం, బన్నీ,భీమా సేమ్, సురేష్ యాదవ్, గణేష్,ఉపేందర్ యాదవ్, రామచందర్, మోహన్ నాయక్, సునీత,సువర్ణ, బాలమణి,దీప, రమ్య,మమత, స్వప్న,మంజుల, యశోద,లలిత, రంగమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు

# తప్పుడు గణాంకాలతో హైప్ క్రియేషన్

### వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదు -ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరును ఎండగట్టిన జగన్

అమరావతి**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**

హైప్ ఎక్కువ.. పనితీరు తక్కువ అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు
గుప్పించారు. ప్రభుత్వానికి హైప్ తప్ప పనితీరు లేదని ఆరోపిస్తూ, ఆర్థిక గణాంకాల పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని ఎక్స్ వేదికగా గణాంకాలు బయటపెట్టారు.. చంద్రబాబు విజన్ గురించి పెద్దగా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉందని చెబుతూ, కృత్రిమ గణాంకాలతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న భ్రమను ప్రభుత్వం సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75 శాతంగా, జాతీయ వృద్ధి 9.8 శాతంగా ఉందని ప్రకటించిందని జగన్ గుర్తు చేశారు. అలాగే 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75 శాతం, జాతీయ వృద్ధి 8 శాతం మాత్రమేనని అంచనా వేస్తోందని తెలిపారు. 2023-24, 2024-25 రెండేళ్ల కాలానికి



కలిపి రాష్ట్ర జిఎస్‌డి సిఎడిఆర్ 11.09 శాతమని ప్రభుత్వం చెబుతోందని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్న ప్రచారం జరుగుతోందని అన్నారు. అయితే ఈ గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావని, పూర్తిగా చంద్రబాబు కార్యాలయం తయారు చేసినవేనని జగన్ ఆరోపించారు. నిజంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి అంతగా ఉంటే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాలు కూడా పెరగాలని స్పష్టం చేశారు.

అంఉ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో రాష్ట్ర పన్ను ఆదాయాల వృద్ధి అంఉఖీ కేవలం 1.97 శాతం మాత్రమేనని జగన్ తెలిపారు. 11.09 శాతం ఉ÷ూఆఖ వృద్ధి చూపుతూ, పన్ను ఆదాయాలు కేవలం 1.97 శాతం మాత్రమే పెరగడం ఆర్థిక నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఇది కృత్రిమ గణాంకాల వల్లే సాధ్యమని విమర్శించారు జగన్.. ఈ ఆర్థిక సంవత్సరపు తొలి 9 నెలల గణాంకాలను అంఉ 23 రాష్ట్రాలకు విడుదల చేయగా, పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. అంటే కింద నుంచి రెండో స్థానంలో ఉందని వివరించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64 శాతం పెరిగితే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 1.97 శాతం మాత్రమే పెరిగాయని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ఆర్థిక పనితీరు కేంద్రాన్ని మించిందని ప్రభుత్వం చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని వైఎస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్న అంశాలు ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపు, తప్పుడు ప్రచారం మాత్రమేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వండి

### కమ్యూనిటీ ఫార్మింగ్‌కు నిధులు విడుదల చేయాలి -కేంద్రమంత్రి శివరాజ్ సింగ్‌కు సిఎం చంద్రబాబు వినతి

న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**

దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల అందించే ప్రోత్సాహకాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని కోరారు. 2024-25లో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నామని.. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లలో సేంద్రియ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన



ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారుతోందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి అన్నారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందు కోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశుపోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని తెలిపారు.

# ఇప్పుడు కెనడా వంతు వచ్చింది

## ఇరుదేశాల మధ్య వంతెనపై ట్రంప్ పేచీ



వాషింగ్టన్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,** కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు అమెరికా నుంచి పొందిన అన్ని ప్రయోజనాలకు ప్రతిఫలంగా తిరిగి తమకు మూల్యం చెల్లించాలని.. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ నుంచి పొందిన వాటికి పూర్తి పరిహారం చెల్లించేవరకు కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ను అమెరికాలోని మిచిగాన్‌తో కలిపే గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెన ను బ్లాక్ చేస్తామని బెదిరించారు. 2014 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తెలివి తక్కువగా ఆలోచించి ఈ వంతెన నిర్మాణానికి కావల్సిన మినహాయింపులు ఇచ్చారని ట్రంప్ విమర్శించారు. వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో సగమైనా అమెరికాకు చెల్లించాలని, లేదా వంతెనపై ఇరుదేశాలకు సమాన యాజమాన్య హక్కులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కెనడాకు సూచించారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో ఇరుదేశాల మధ్య ఇటీవల తలెత్తిన విభేదాల గురించి ట్రంప్ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ దేశం నుంచి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి కెనడా వసూలు చేస్తున్న సుంకాలు ఆమోదయోగ్యమైన రీతిలో లేవని ట్రంప్ మండిపడ్డారు. అమెరికాను కాదని చైనాతో వ్యాపారం చేసేందుకు ఆ దేశం మొగ్గు చూపడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి వారు మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. వంతెన ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రకారం.. డెట్రాయిట్ నదిపై ఏర్పాటుచేసిన గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెనను కెనడియన్ ప్రభుత్వానికి చెందిన విండ్సర్-డెట్రాయిట్ బ్రిడ్జ్ అథారిటీ అనే సంస్థ నిర్మించింది. దీనికి అక్కడి ప్రభుత్వమే నిధులు సమకూర్చింది. ఈ ఏడాదిలో దీనిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ప్రకటనపై కెనడా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు

## యువత తీరుపై సజ్జన్నార్ హెచ్చరికలు



హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు చేస్తున్న యువతకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. నగరంలో యువకులు బైక్‌పై చేస్తున్న ప్రమాదకర విన్యాసాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో సీపీ సజ్జన్నార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని సూచించారు. బైక్ మీద చేసే ఈ చిత్రవిచిత్రమైన విన్యాసాలు చూడటానికి థ్రిల్లింగ్‌గా అనిపించవచ్చని.. కానీ అవి క్షణాల్లో ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని ఆయన హెచ్చరించారు. బైక్ మీద చేసే విన్యాసం.. నూరేళ్ల ఆయుష్షుకు వినాశనం అంటూ ఆయన పేర్కొన్నారు. చిన్న ప్రమాదం జరిగినా జీవితాంతం మంచానపడాల్సి వస్తుందని సీపీ అన్నారు. అంతేకాకుండా, మీ వల్ల ఇతరులు కూడా ప్రమాదాలబారిన పడొచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం.. రోడ్డు మీద హీరోయిజం చూపించాలనే ఆశతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. బైక్‌పై స్టంట్లు చేస్తూ వెనుక కూర్చున్న వ్యక్తుల ప్రాణాలను కూడా రిస్క్‌లో పెడుతున్న ఈ చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటి వల్ల కేసుల పాలై సమస్యలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 'బాధ్యతగా డ్రైవ్ చేయండి' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మారుతీ కార్ల సర్వీస్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

## భారీగా దగ్ధమైన కార్లు...పెద్ద ఎత్తున నష్టం

హైదరాబాద్,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,** హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రముఖ కార్ల కంపెనీ సర్వీస్ సెంటర్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పలు కార్లు దగ్ధమయ్యాయి. రాజేంద్రనగర్ మారుతీ సుజుకీ సర్వీస్ సెంటర్‌లో ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీ అగ్ని ప్రమాదం కారణంగా పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ప్రమాదంలో పలు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను ఆర్పేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, రెండు ÷ర్ ఇంజిన్లతో మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో ఆ ఎ÷-లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి.

# నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు




విజయవాడ**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.
కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 సబ్జెక్టులకు ఈ పరీక్ష జరగనుంది.

# ఎన్నికలంటే.... డబ్బున్నోళ్ల దందా !

**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లేటం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా



రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాట ఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబియ్యంతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# అవిశ్వాస తీర్మనంపై చర్చకు ఒకరోజు కేటాయింపు

## చర్చ రోజు 50మంది మద్దతు ఉండాల్సిందే



న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రసంగానికి అనుమతించనందుకు, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా స్పీకర్‌పై ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. మరి ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నియమనిబంధనలు ఇలావున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) కింద లోక్‌సభ స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టొచ్చు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదిస్తే స్పీకర్, లేదా డిప్యూటీ స్పీకర్ తమ పదవిని కోల్పోతారు. ఈ తీర్మానానికి సంబంధించి కనీసం 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభ కార్యకలాపాల నిబంధనల ప్రకారం, లోక్‌సభ ఎంపీ ఎవరైనా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టొచ్చు. ఇందుకోసం లిఖిత పూర్వకంగా లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఆ తరువాత సభలో నిర్వహించాల్సిన కార్యకలాపాల జాబితాలో ఈ తీర్మానాన్ని చేరుస్తారు. దీనిపై చర్చకు ఒక తేదీని కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ తేదీని డిప్యూటీ స్పీకర్ నిర్ణయించనున్నారు. ఇక నిర్ణీత తేదీన లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ఆ సమయంలో సభలో ఉన్న కనీసం 50 మంది ఎంపీలు తీర్మానికి మద్దతు తెలిపితేనే ఓటింగ్‌కు మార్గం సుగమం అవుతుంది. లేకపోతే ఆదిలోనే ఇది వీగిపోతుంది. తీర్మానాన్ని సభ ఓటింగ్‌కు స్వీకరించాక ఎంపీలు మూజువాణీ ఓటు ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నాయ ఓటింగ్ విధానాల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ప్రతిపక్షాల తీర్మానం కొన్ని నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే డిప్యూటీ స్పీకర్ దాన్ని స్వీకరిస్తారు. అంటే ఎలాంటి సాంకేతిక, ఇతరత్రా లోపాలు ఉండకూడదు. తీర్మానంలో ప్రతిపక్షాలు పేర్కొన్న ఆరోపణలు స్పష్టంగా ఉండాలి. సభ్యుల వాదనలు, అభిప్రాయాలు, అన్వయాలు, అవమానకరంగా ఉండే వ్యాఖ్యలకు అవిశ్వాస తీర్మానంలో చోటు ఉండదు. ఇందుకు అనుగుణంగా ఉన్న తీర్మానాన్నే డిప్యూటీ స్పీకర్ స్వీకరిస్తారు. ఇక ఓటింగ్ రోజున సభలో ఉన్న మెజారిటీ ఎంపీలు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటువేస్తేనే ప్రతిపక్షాల లక్ష్యం నెరవేరుతుంది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి 293 ఎంపీల మద్దతు ఉంది. ప్రతిపక్ష ఐఎన్‌డీఐఏ కూటమిలో 238 ఎంపీలే ఉన్నారు. దీంతో, అవిశ్వాస తీర్మానంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# శైవాలయాల్లో పెరుగుతున్న రద్దీ

## శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు -మంత్రులు , అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి,**ఫిబ్రవరి 10ప్రజా వినికిడి,**
శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో శివరాత్రి భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. శివారాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి సీఎం సమీక్షించారు. శివరాత్రి నాటికి ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి అనిత.. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో పర్యవేక్షించాలని సీఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే, దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా.. సరైన వసతి లభించేలా కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరవ పరిచేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. ÷రిలిజు రోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.



# నమీబియాతో మ్యాచ్ నుంచి అభిషేక్ ఔట్

టీమిండియా తన నెక్ట్స్ మ్యాచ్‌ను నమీబియాతో ఆడనుంది. ఇప్పటికే అమెరికాపై విజయం సాధించిన భారత జట్టు.. మరో విజయంపై కన్నేసింది. అయితే, భారత జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మ రెండో మ్యాచ్ ఆడడంపై అనుమానాలు వస్తున్నాయి. అందుకు గల కారణం ఓసారి చూద్దాం.. టీ20 ప్రపంచకప్ 2026 సందడి గ్రాండ్ గా మొదలైంది. అయితే, గాయాలతో చాలా జట్లు ఇబ్బంది పడుతున్నాయి. ఆస్ట్రేలియా జట్టు ఎక్కువగా ఇబ్బంది పడింది. మరోవైపు టీమిండియా కూడా ఈ గాయాలా ఎఫెక్ట్ ను ఎదుర్కొంటుంది. ఇప్పటికే వాషింగ్టన్ సుందర్, తిలక వర్మ ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. బుమ్రా కూడా అనారోగ్యంతో ఇబ్బంది పడ్డాడు. తాజాగా ఈ లిస్ట్ లో టీమిండియా డేంజరస్ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా చేరినట్లు తెలుస్తోంది. అందుకు గల కారణం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. అయితే, అభిషేక్ శర్మ అనారోగ్యం టీమిండియాకు ఇబ్బందిగానే ఉండొచ్చు. అమెరికా జట్టు బ్యాటింగ్ చేసే సమయంలో ఈ యంగ్ డైనమేట్ మైదానంలోకి దిగలేదు. అభిషేక్ స్థానంలో శాంసన్ ఫీల్డింగ్ చేస్తూ కనిపించాడు. అంతకుముందు అభిషేక్ తొలి బంతికే డకౌట్ అయిన సంగతి తెలిసిందే. అయితే, టీమిండియా తదుపరి మ్యాచ్ గురువారం ఢిల్లీలో నమీబియాతో జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆదివారం సాయంత్రం తన నివాసంలో జట్టుకు విందు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ విందు కోసం ఆటగాళ్లు అంతా వచ్చారు. కానీ, అభిషేక్ శర్మ మాత్రం అందరికంటే ముందుగానే తిరుగుప్రయాణం అయ్యాడు. చాలా మంది సిబ్బంది ఈ యంగ్ గన్ కు వీడ్కోలు పలికేందుకు వచ్చినట్లు వీడియోలో చూడొచ్చు. ఈ క్రమంలో నమీబియాతో జరిగే తదుపరి మ్యాచ్‌కు అభిషేక్ శర్మ అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీ20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో అమెరికాను ఓడించే ఫేవరెట్‌గా టీమిండియా బరిలోకి దిగింది. కానీ, అమెరికా జట్టు గట్టి పోటీ ఇవ్వడంతో టీమిండియా కష్టపడి గెలవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ తర్వాత, మహమ్మద్ సిరాజ్ విలేకరుల సమావేశంలో పాల్గొని అభిషేక్ తీవ్రమైన జ్వరం, కడుపు నొప్పితో ఆట ఆడాడని వెల్లడించాడు. "అభిషేక్ శర్మకు కడుపు నొప్పిగా ఉంది. అందుకే అతను ఫీల్డింగ్ చేయలేదు" అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా కూడా జ్వరం కారణంగా అమెరికాతో జరిగిన మ్యాచ్‌కు దూరమైన సంగతి తెలిసిందే. గురువారం నమీబియాతో జరిగే మ్యాచ్‌కు ఆయన దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.భారత జట్టు తన తొలి మ్యాచ్‌లో అమెరికాపై గెలిచింది. రెండో మ్యాచ్ లో నమీబియాను ఢీ కొట్టనుంది. అభిషేక్ తిరిగి మైదానంలోకి వస్తాడని సిరాజ్ నమ్మకంగా ఉన్నాడు. కానీ టీమిండియా కోచ్చ గంభీర్ మరో ప్లాన్ కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అభిషేక్ ఆరోగ్యం మెరుగుపడకపోతే సంజూ శాంసన్ ఓపెనర్ గా బరిలోకి దిగవచ్చు. ఫిబ్రవరి 15న భారత్ పాకిస్తాన్‌తో టీ20 ప్రపంచకప్ 2026లో బిగ్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ ఘర్షణకు అభిషేక్ వంద శాతం ఫిట్‌గా ఉంటాడని మెన్ ఇన్ బ్లూ టీం భావిస్తోంది. అంటే, నమీబియా మ్యాచ్‌కు అతనికి విశ్రాంతి ఇస్తే, సంజూ శాంసన్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్ ఈ మ్యాచ్ ఆడితే.. తదుపరి రౌండర్ కు వెళ్లే క్రమంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి సహాయపడుతుంది. అంటే, నమీబియా మ్యాచ్ తో అతను బాగా రాణించాల్సి ఉంటుంది.



## మైఖేల్ లీస్క్ కొత్త రికార్డు

స్కాటిష్ క్రికెటర్ మైఖేల్ లీస్క్ 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో చరిత్ర సృష్టించాడు. ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో ఓడిపోయిన స్కాట్లాండ్.. టోర్నమెంట్‌లో తొలి విజయం నమోదు చేసింది. లీస్క్ ఆల్ రౌండ్ ఆటతో ఆకట్టుకున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో తన జట్టు తొలిసారిగా 200 పరుగుల స్కోరును చేరుకోవడంలో సహాయపడ్డాడు. ఈ బ్యాట్స్‌మన్ 5 బంతుల్లో 22 పరుగులు చేశాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. అతను 440 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతను 4 వికెట్లు కూడా పడగొట్టాడు. కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చాడు. తద్వారా లీస్క్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యంత వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అది కూడా అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో దంచి కొట్టాడు. గతంలో, ఈ రికార్డు వెస్టిండీస్‌కు చెందిన డ్వేన్ స్మిత్ పేరిట ఉంది. అతను 2007లో బంగ్లాదేశ్‌పై 7 బంతుల్లో 29 పరుగులు చేశాడు. ఇంకా, భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ ఇంగ్లాండ్‌పై 12 బంతుల్లో అర్ధ సెంచరీ కొట్టాడు. ఈ టీమిండియా బ్యాట్స్‌మన్ ఒక ఓవర్‌లో 6 సిక్సర్లు బాదిన సంగతి తెలిసిందే. యువరాజ్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకున్నాడు.తద్వారా లీస్క్ ఒక అసోసియేట్ దేశం నుంచి నాలుగు వికెట్లు తీసి 20 పరుగులు చేసిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. లీస్క్ తన కెరీర్‌లో ఐదవసారి టీ20 ప్రపంచ కప్‌లో ఆడుతున్నాడు. గతంలో 2016, 2021, 2022, 2024 ఎడిషన్లలో ఆడాడు. ఇప్పటి వరకు 76 టీ20లు, 91 వన్డేలు ఆడాడు. లీస్క్ 2013లో అరంగేట్రం చేశాడు.ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే, స్కాట్లాండ్ మొదట బ్యాటింగ్ చేసి 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. ప్రతిస్పందనగా, ఇటలీ 134 పరుగులకు ఆలౌట్ అయింది. స్కాట్లాండ్ తరపున జార్జ్ మున్సే, మైఖేల్ జోన్స్ వరుసగా 84, 37 పరుగులు అందించారు.

## రోహిత్, కోహ్లీలకు భారీ షాక్ ఇచ్చిన బీసీసీఐ



భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు (అక్టోబర్ 1, 2025 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు) సంబంధించి టీమిండియా సీనియర్ పురుషులు, మహిళా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టులను సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈసారి బోర్డు తన కాంట్రాక్ట్ విధానంలో అనూహ్య మార్పులు చేస్తూ సీనియర్ ఆటగాళ్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది బీసీసీఐ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం 'గ్రేడ్ ఏం' ) కేటగిరీని పూర్తిగా తొలగించడం. గత సీజన్ వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు ఈ టాప్ గ్రేడ్‌లో ఉండేవారు. అయితే, తాజా జాబితాలో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను గ్రేడ్-బి కి తగ్గించారు. కారణం ఇదే: రోహిత్, కోహ్లీలు ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి, ప్రస్తుతం కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్లేయర్లకు మాత్రమే అత్యున్నత గ్రేడ్ ఇవ్వాలనే నిబంధనతో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాంట్రాక్టుల్లో గ్రేడ్-ఏ అత్యున్నత కేటగిరీగా ఉంది. ఇందులో కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే చోటు దక్కింది. టెస్టులు మరియు వన్డేలకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టిన గిల్, గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందాడు. జస్ప్రీత్ బుమ్రా: స్టార్ పేసర్ బుమ్రా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.రవీంద్ర జడేజా: సీనియర్ ఆల్‌రౌండర్ జడేజా కూడా గ్రేడ్-ఏలోనే కొనసాగుతున్నారు. గ్రేడ్ల వారీగా ఆటగాళ్ల జాబితా:గ్రేడ్-బి: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్.గ్రేడ్-సి: తెలుగు ఆటగాళ్లు తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డితో పాటు అక్షర్ పటేల్, సంజు శాంసన్, రింకూ సింగ్, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ వంటి 16 మందికి చోటు దక్కింది.వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి ఈసారి వార్షిక కాంట్రాక్టులో చోటు దక్కలేదు. మహిళా విభాగంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ గ్రేడ్-ఏలో కొనసాగగా, అద్భుత ప్రదర్శన చేసిన జెమీమా రోడ్రిగ్స్ గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందింది. గతేడాది 34 మందికి కాంట్రాక్టులు ఉండగా, ఈసారి ఆ సంఖ్యను 30 మందికి తగ్గించింది.

## గంభీర్, సూర్యకుమార్ విజ్ఞప్తిని తిరస్కరించిన బీసీసీఐ

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో ఆటగాళ్లకు బీసీసీఐ పెట్టిన కండిషన్స్‌ను సడలించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ చేసిన విజ్ఞప్తికి బోర్డు నిరాకరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మెగా టోర్నీ సందర్భంగా కుటుంబ సభ్యులను తమతో అనుమతించాలని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన రిక్వెస్ట్‌ను బీసీసీఐ తిరస్కరించింది. జట్టు ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. గతేడాది బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాజయం తర్వాత బీసీసీఐ ఆటగాళ్లకు 10 కండిషన్స్‌తో కూడిన గైడ్‌లైన్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా విదేశీ పర్యటనలు, సిరీస్‌ల సందర్భంగా ఆటగాళ్లతో కుటుంబ సభ్యులు ఉండటాన్ని నిషేధించింది. 45 రోజుల కంటే ఎక్కువ సాగే పర్యటనల్లోనే కుటుంబ సభ్యులను కేవలం 15 రోజులకు మాత్రమే అనుమతించింది. అయితే ఆటగాళ్లు తమ సొంత ఖర్చుతో కుటుంబ సభ్యుల ప్రయాణానికి, బసకు ఏర్పాట్లు చేసుకోవచ్చు. కానీ ఒకే హోటల్ గదిలో ఉండకూడదు. ఆటగాళ్లందరూ తప్పనిసరిగా టీమ్ బస్సులోనే ప్రయాణించాలి. లోకల్ మ్యాచ్‌లు ఉన్నా కూడా సొంత వాహనాలు వాడకూడదు. ఆటగాళ్ల వ్యక్తిగత మేనేజర్లు, ఏజెంట్లు లేదా ప్రైవేట్ చెఫ్‌లను కూడా టీమ్ హోటల్‌లోకి అనుమతించరు. మ్యాచ్‌ల మధ్య జరిగే అనధికారిక సమావేశాలకు ఆటగాళ్లందరూ తప్పనిసరిగా హాజరు కావాలి అనే నిబంధనలను బీసీసీఐ తీసుకొచ్చింది. ఓ జాతీయ ఛానెల్ రిపోర్ట్ ప్రకారం.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా మేనేజ్‌మెంట్.. ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ సతీమణులు, కాబోయే భార్యలను ప్రపంచకప్ సమయంలో తమతో ఉండటానికి అనుమతి కోరింది. అయితే ఈ విన్నపాన్ని బీసీసీఐ తిరస్కరించింది. అనధికారిక జట్టు సమావేశాలకు హాజరుకాకుండా కుటుంబ సభ్యులతో సమయం గడపడానికి చాలా మంది ఆటగాళ్లు ప్రాధాన్యత ఇవ్వడంతోనే ఈ నిషేధం విధించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. భారత జట్టు అన్ని స్వదేశీ మ్యాచ్‌లను ముంబై, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, ఢిల్లీలో ఆడుతుంది. పాకిస్థాన్‌తో జరిగే ఏకైక మ్యాచ్ కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరగనుంది. ఒకవేళ నాకౌట్‌లో దాయాది జట్టుతో మళ్ళీ తలపడితే, డిఫెండింగ్ ఛాంపియన్ కొలంబోకు ప్రయాణించాల్సి ఉంటుంది.



## అప్పటిలానే పాక్‌ను ఓడిస్తాం: అమెరికా కెప్టెన్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా పాకిస్థాన్‌తో కొలంబో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో అమెరికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని అమెరికా కెప్టెన్ మోనాంక్ పటేల్ తెలిపాడు. గత టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌ను ఓడించామని, అదే ఫలితాన్ని పునరావృతం చేసే ప్రయత్నం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది బ్యాటింగ్‌కు అనుకూలమైన ట్రాక్ లాగా కనిపిస్తోంది. ఇక్కడ నిలకడగా గాలి వీస్తోంది. కాబట్టి లక్ష్యం ఎంతో తెలిస్తే ఛేజింగ్ సులువు అవుతుంది. మా జట్టులో రెండు మార్పులు జరిగాయి. గాయంతో అలీ ఖాన్ దూరం కాగా.. ఆదిల్ వచ్చాడు. సాయి ఈ మ్యాచ్ ఆడటం లేదు. అతని స్థానంలో జహంగీర్ బరిలోకి దిగుతున్నాడు. గత మ్యాచ్‌లో మేం మంచి క్రికెట్ ఆడాం. ఆ మ్యాచ్ నుంచి చాలా సానుకూల అంశాలు ఉన్నాయి.

## ఫిబ్రవరి 15న భారత్, పాకిస్తాన్ జట్ల పోరు!

తప్పని పరిస్థితుల్లో పాకిస్తాన్ తోక ముడిచింది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా చివరికి తన నిర్ణయం మార్చుకోవలసి వచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వం తమ జట్టు టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడదని ఫిబ్రవరి 1న ప్రకటించింది. కొన్ని రోజుల హైడ్రామా తర్వాత, పాకిస్తాన్ జట్టు టీమిండియాతో మ్యాచ్ ఆడుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదట పాక్ కి 3 కండీషన్లు పెట్టింది. అయితే ×జజ వాటిని అంగీకరించలేదు. దాంతో చివరికి పాకిస్తాన్ ప్రభుత్వం, పీసీబీ దిగి రావాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఎదురుచూస్తున్నారు. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఆసియా జట్లు గ్రూప్-ాలో ఉన్నాయి. భారత్ తన మొదటి మ్యాచ్‌లో అమెరికా (ఖూూా)ని ఓడించగా, నెదర్లాండ్స్‌తో




జరిగిన తన మొదటి మ్యాచ్‌లో పాకిస్తాన్ విజయం సాధించింది. పాకిస్తాన్ నెక్ట్స్ మ్యాచ్ అమెరికాతో తలపడనుంది. భారత్ గురువారం నాడు తమ రెండో మ్యాచ్ నమీబియాతో ఆడనుంది. తమ మూడవ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు ఢీకొంటాయి. మైదానం బయట మాటల తూటాలు పేల్చుతున్న పాక్ జట్టు మ్యాచులో ఏం చేస్తుంది, ఎలాంటి ప్రదర్శన చేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బాలీవుడ్‌లోకి కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయబోతున్నారు. 'క' చిత్రంతో పాన్-ఇండియా స్థాయిలో తన సత్తా చాటిన కిరణ్, ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా నిర్మాణంలో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని జీ స్టూడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్‌తో కలిసి ప్రేరణ అరోరా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా, కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ సంస్కృతి మరియు పురాణాల నేపథ్యంలో సాగే ఒక అద్భుతమైన మైథాలజీ యాక్షన్ ఎంటర్టంల్గ÷నర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారు. గ్రాండ్ విజువల్స్ మరియు హై టెక్నికల్ వాల్యూస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని చిత్ర బృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ లేదా టాలీవుడ్‌కు చెందిన ఒక అగ్ర నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్రక్రియలో చిత్ర యూనిట్ ఉంది.భక్తి, భావోద్వేగాలు, డ్రామా మరియు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ల కలయికతో ఈ కథ ఉండబోతోందని, ప్రేక్షకులకు ఇది ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సినిమా టైటిల్, దర్శకుడు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. 'క' సినిమా విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కిరణ్ అబ్బవరం, ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేయాలని సిద్ధమవుతున్నారు.

# జోర్డాన్‌లో డ్రాగన్ యాక్షన్ సీన్స్ షూటింగ్



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్-డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో జరుగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయిన వెంటనే ఓ స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలిచే అవకాశముంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలవాలని ప్రశాంత్ నీల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడని సమాచారం. అందుకే స్క్రిప్ట్ దశలోనే ఆయన చాలా సమయం కేటాయించాడట. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే ప్రశాంత్ నీల్ సినిమాలకు భారీ ప్లస్ పాయింట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేకత. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'డ్రాగన్' సినిమాను ఈ ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.

----------


# ఇప్పుడు అందరినోటా ఈ అమ్మాయి మాటే!



ఇప్పుడు అందరూ ఒక అమ్మాయిని గురించి అదేపనిగా మాట్లాడుకుంటున్నారు .. చర్చించుకుంటున్నారు. ఆ అమ్మాయి గొప్ప అందగత్తెనా అంటే కాదు. స్టార్ హీరో సరసన సందడి చేసిందా అంటే... అదీ లేదు. మరి ఎందుకు ఆ అమ్మాయిని గురించి అంతా సోషల్ మీడియాలో సెర్చ్ చేస్తున్నారు? ఆ అమ్మాయిని గురించి తెలుసుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నారు? అనే ఒక సందేహం కలగకుండా ఉండదు. అంతగా అందరిని ఆకట్టుకున్న ఆ అమ్మాయి పేరే అనిష్మా అనిల్ కుమార్.అనిష్మా తమిళంలో చేసిన 'సిరై' సినిమా రీసెంటుగా ఓటీటీలోకి వచ్చింది. తమిళంలో థియేటర్లవైపు నుంచి కూడా ఈ సినిమా మంచి వసూళ్లనే రాబట్టింది గానీ, తెలుగు ప్రేక్షకులకు ఆ విషయం తెలియదు. ఓటీటీలో తెలుగులోను వచ్చిన ఈ సినిమా చూసిన ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు. బలమైన కథాకథనాలతో ఈ సినిమా ఒక రేంజ్ లో ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ఒక విలేజ్ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథ, ప్రతి ఒక్కరికీ ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది.ఈ సినిమా చూసిన వాళ్లలో చాలామంది అనిష్మా నటనకు ఎక్కువ మార్కులు ఇస్తారు. తాను ప్రేమించిన వ్యక్తి కోసం కుటుంబ సభ్యులను .. మతాన్ని .. ఊరును .. చివరికి విధిని ఎదురించి నిలిచిన పాత్రలో అనిష్మా నటన కన్నీళ్లు పెట్టిస్తుంది. ఈ మధ్య కాలంలో ఈ స్థాయి నటనతో మెప్పించినది ఈ అమ్మాయి మాత్రమేనేమో అనిపిస్తుంది. 2023లో 'పూవన్' అనే మలయాళ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన అనిష్మాకి, 'సిరై'తో గట్టి హిట్ పడిందనే చెప్పాలి. తెలుగు నుంచి ఈ అమ్మాయికి మంచి పాత్రలు వెళతాయోమో చూడాలి.

# ఖుషీ అవుతున్న కీర్తి సురేశ్ ఫ్యాన్స్!

హీరోయిన్ గా ఛాన్స్ రావడమే కష్టం .. ఇక ఆ సినిమా హిట్ కొట్టేసి స్టార్ డమ్ దక్కడం మరింత కష్టం. అయితే ఈ విషయంలో కీర్తి సురేశ్ పెద్దగా కష్టపడలేదు. చాలా తేలికగా ఆమె వరుస విజయాలను అందుకుంటూ వెళ్లింది. స్టార్ హీరోయిన్ గా చక్రం తిప్పడం మొదలుపెట్టేసింది. అయితే మొదటి నుంచి కూడా ఆమె తమిళ సినిమాలకి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం మనకి కనిపిస్తుంది. ఈ కారణంగా తెలుగు ప్రాజెక్టులపై పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. కీర్తి సురేశ్ ప్లానింగ్ కారణంగా తెలుగులో గ్యాప్ లేకుండా చేయలేకపోయింది. 'దసరా' తరువాత ఆమె తెలుగులో పెద్దగా సినిమాలు చేయలేకపోయింది. తమిళంలో మాత్రం ఆమె మార్కెట్ బాగానే ఉంది. తెలుగులో ఆమె ప్రాజెక్టులు .. నిర్ణయాల విషయంలో అభిమానులు మాత్రం కాస్త అసంతృప్తిగానే ఉన్నారు. ఆమె నుంచి సరైన సినిమా రాలేదనే అభిప్రాయంతో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె విజయ్ దేవరకొండ జోడిగా 'రౌడీ జనార్దన' సినిమాను ఒప్పేసుకుంది. విజయ్ దేవరకొండ సరసన కీర్తి సురేశ్ తొలిసారిగా చేస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్టుకి ఒక్కసారిగా బజ్ వచ్చేసింది. తెరపై ఈ జోడీ చాలా బావుంటుందని ఫ్యాన్స్ అంటున్నారు. అటు విజయ్ దేవరకొండకి .. ఇటు కీర్తి సురేశ్ కి కూడా ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇక ఈ సినిమాలో రాజశేఖర్ ఓ కీలకమైన పాత్రను చేయనున్నారని అంటున్నారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా, డిసెంబర్లో థియేటర్లకు వచ్చే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.



# ఇక నుంచి అన్నపూర్ణ స్టూడియోస్ లో అత్యాధునిక డాల్బీ అట్మాస్ సౌండ్ మిక్సింగ్



తెలుగు సినిమా రంగానికి అత్యాధునిక సాంకేతికతను అందించే దిశగా అన్నపూర్ణ స్టూడియోస్ మరో కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాలో ఏర్పాటు చేసిన డాల్బీ అట్మాస్ 7.1.4 హెచ్‌ఈ మిక్స్ ఫెసిలిటీని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, ఆస్కార్ విజేత, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి ఈ నూతన సదుపాయాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, "సినిమాకు సౌండ్ ప్రాణం లాంటిది. టెక్నాలజీ మారేకొద్దీ మనం కూడా అప్‌డేట్ అవ్వాలి. అందుకే మా విద్యార్థులకు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ఫెసిలిటీని ఏర్పాటు చేశాం. ఇది వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది" అని తెలిపారు.సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, "సౌండ్ సినిమాకి ఆత్మ వంటిది. కథలోని భావోద్వేగాలను ప్రేక్షకులకు మరింత చేరువ చేయడంలో సౌండ్ స్కేప్ కీలక పాత్ర పోషిస్తుంది. అన్నపూర్ణ స్టూడియోస్ విద్యార్థులు ఈ టెక్నాలజీని ఉపయోగించి సౌండింగ్‌లో సరికొత్త ప్రయోగాలు చేస్తారని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు.ఈ డాల్బీ అట్మాస్ ఫెసిలిటీ, సౌండ్ డిజైన్ మరియు మిక్సింగ్‌లో అత్యున్నత స్థాయి శిక్షణకు వీలు కల్పిస్తుంది. దీని ద్వారా సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు మల్టీ-డైమెన్షనల్ ఆడియో అనుభూతిని అందించే మెళకువలను అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాలో విద్యార్థులు నేర్చుకోనున్నారు. ఈ కొత్త సదుపాయం, తెలుగు సినిమా సాంకేతిక నిపుణులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో దోహదపడుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# విశ్వంభరకు ప్రత్యేకంగా టైటిల్ కార్డ్స్

మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట కాంబినేషన్‌లో రాబోతున్న సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టైటిల్ కార్డ్స్ విషయంలో దర్శకుడు వశిష్ట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్టీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన 'లియో' సినిమా తర్వాత యానిమేటెడ్ టైటిల్ కార్డ్స్ వేయడం అనేది ఒక ట్రెండ్‌గా మారిపోయిందన్న సంగతి తెలిసిందే, అయితే తన సినిమా కోసం ఆ రొటీన్ ఫార్ములాను ఫాలో అవ్వడం తమకు ఇష్టం లేదని వశిష్ట క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేస్తూ 'విశ్వంభర' కాన్సెప్ట్‌ను ప్రతిబింబించేలా ఏకంగా ఎనిమిది రకాల ప్రత్యేకమైన మెగాస్టార్ టైటిల్ కార్డ్ డిజైన్స్‌ను చిత్ర బృందం రూపొందించినట్లు తెలుస్తుంది. పంచభూతాల నేపథ్యంలో సాగే ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ప్రతి టైటిల్ కార్డ్ ఒక ప్రత్యేకమైన ఎలిమెంట్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో, చిరంజీవి ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తూ ఈ కార్డ్స్ డిజైన్ చేయబడ్డాయి. కేవలం టైటిల్ కార్డ్స్ కోసమే దర్శకుడు ఇంతటి కసరత్తు చేశారంటే, వెండితెరపై సినిమా ఏ స్థాయి విజువల్ వండర్‌గా ఉండబోతుం దోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

---------------



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613